# నిర్వాణషట్కమ్

మనోబుద్ధ్యహఙ్కారచిత్తాని నాహం
నశ్రోత్రం నజిహ్వా న చ ఘ్రాణనేత్రమ్,
నచ వ్యోమ భూమిర్న తేజో న వాయు
శ్చిదానన్దరూపః శివోऽహం శివోऽహమ్.

మనస్సు, బుద్ధి, అహంకారము, చిత్తము నేను కాను. చెవి, నాలుక, ముక్కు, కన్ను ఇవేవి నేను కాను. నేను పంచభూతములను కాను. కర్మేంద్రియములను, జ్ఞానేంద్రియములను కాను. నేను చిదానందరూపుడను. శివుడను, నేనే శివుడను.

న చ ప్రాణసఙ్జ్ఞో నవైపఞ్చవాయు
ర్నవా సప్తధాతు ర్న వాపఞ్చకోశః,
నవాక్ పాణిపాదౌ న చోపస్థపాయూ
చిదానన్దరూపః శివోऽహం శివోऽహమ్.

నేను ప్రాణమును కాను. పంచవాయువులును కాను. రక్తము, మాంసము, మేదస్సు మొదలైన సప్తధాతువులను కాను. అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ,ఆనంద మయము లనబడు పంచకోశములను కూడ నేను కాను. నేను వాక్కు ను కాను. కాళ్ళు, చేతులు కాను. పాయూపస్థలుకూడ నేను కాదు.నేను చిదానందరూపుడను. శివుడను, నేనే శివుడను.

న మే ద్వేషరాగౌ న మే లోభమోహౌ
మదో నైవ మే నైవ మాత్సర్యభావః,
న ధర్మో న చార్థో న కామో న మోక్ష
శ్చిదానన్దరూపః శివోऽహం శివోऽహమ్.

నాకురాగద్వేషములు, లోభమోహములు, మదమాత్సర్యములు, ధర్మార్థకామ మోక్షములు లేవు. నేను చిదానందరూపుడను. శివుడను, నేనే శివుడను.

న పుణ్యం న పాపం న సౌఖ్యం న దుఃఖం
న మన్త్రో న తీర్థం న వేదా న యజ్ఞాః,
అహం భోజనం నైవ భోజ్యం న భోక్తా
శ్చిదానన్దరూపః శివోఽహం శివోఽహమ్.

నాకు పాపపుణ్యములు, సుఖదుఃఖములు లేవు. మంత్రజపములు, తీర్థసేవలు, వేదయజ్ఞములు లేవు. భోజనపదార్థము, భోజనము, భోక్త నేను కాదు.నేను చిదానంద రూపుడను. శివుడను, నేనే శివుడను.

న మృత్యు ర్న శఙ్కా న మే జాతిభేదః
పితా నైవ మే నైవ మాతా న జన్మా,
న బన్ధు ర్న మిత్రం గురు ర్నైవ శిష్య
శ్చిదానన్దరూపః శివోఽహం శివోఽహమ్.

మృత్యువు, భయము, జాతిభేదము నాకు లేవు. నాకు తల్లి, తండ్రి, బంధుమిత్రులు, గురువు, శిష్యుడు లేరు.నేను చిదానందరూపుడను. శివుడను, నేనే శివుడను.

అహం నిర్వికల్పో నిరాకారరూపో
విభుత్వాచ్చ సర్వత్ర సర్వేన్ద్రియాణామ్,
న వా బన్ధనం నైవ ముక్తి ర్న బన్ధః
శ్చిదానన్దరూపః శివోఽహం శివోఽహమ్.

నేనునిర్వికల్పుడను, వికల్పములేనివాడిని. సర్వాంతర్యామియై నిరాకార రూపుడను సర్వేంద్రియములతో నాకు ఎప్పుడు సంబంధము లేదు. నాకు మోక్షబంధములు లేవు. నేను చిదానంద రూపుడను. శివుడను, నేనే శివుడను.

ఇతి శ్రీశఙ్కర భగవత్పూజ్యపాదవిరచిత నిర్వాణషట్కమ్